క్లుప్తంగా

నిబంధనలు పాటించండి



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ రేణుకారెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అల్లాదుర్గం సీఐ రేణుకరెడ్డి అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేటలో ఆటో డ్రైవర్లకు రహదారిపై వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రయాణికులపై మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ బాలరాజు, ఏఎస్‌ఐ సునీత, సిబ్బంది రాజు, రమేశ్ తదితరులు ఉన్నారు.

తండాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

శివ్వంపేట(నర్సాపూర్): గిరిజన తండాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని ఎంపీపీ హరికృష్ణ అన్నారు. మంగళవారం తాళ్లపల్లి తండాలో సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భారతి, ఎంపీటీసీ గోవింద్, బీఆర్‌ఎస్ నాయకులు శేఖర్‌గౌడ్, ఈశ్వర్, సంజీవచారి, శేక్రునాయక్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

ఆటో డ్రైవర్‌లను ప్రభుత్వం ఆదుకోవాలి



లక్ష్మణ్‌కు సంతాపం ప్రకటిస్తున్న ఆటో డ్రైవర్లు

వెల్దుర్తి(తూప్రాన్): తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఎంతో మంది ఆటో డ్రైవర్‌లు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆ సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుండెపోటుతో మృతి చెందిన మాసాయిపేట మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ బ్యాగరి లక్ష్మణ్‌కు చేగుంట – తూప్రాన్ ఆటో అసోసియేషన్ నాయకులు మంగళవారం మాసాయిపేటలో సంతాపం ప్రకటించారు. ప్రభుత్వం స్పందించి ఆటో డ్రైవర్‌లకు జీవ నభృతి చెల్లించాలని కోరారు.

ఉద్యోగ భద్రత కల్పించండి



కౌడిపల్లిలో మండల వైద్యాధికారికి సమ్మె నోటీసు అందిస్తున్న ఆశవర్కర్లు

కౌడిపల్లి(నర్సాపూర్): ఆశవర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి రూ. 26 ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని ఆశవర్కర్ల సంఘం అధ్యక్షురాలు శ్యామల డిమాండ్ చేశారు. ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం కౌడిపల్లిలో మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశవర్కర్లను పర్మనెంట్ చేయాలన్నారు. అర్హులైన ఆశవర్కర్లను రెండో ఏఎన్‌ఎంగా నియమించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి రూ. 26వేలు వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు వసంత, మాధవి, మంజుల, కవిత పాల్గొన్నారు.

నేడు రేగోడ్‌లో ఉచిత వైద్య శిబిరం

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో నేడు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు క్లబ్ చైర్మన్ గంజి సంగమేశ్వర్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాల్యవివాహాలు నేరం

శివ్వంపేట(నర్సాపూర్): బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎస్‌ఆర్‌ఈఎస్ ఎన్‌జీఓ డైరెక్టర్ సునీత, సీడీపీఓ హేమభార్గవి అన్నారు. మంగళవారం మండలంలోని దొంతి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలిక విద్యా, వైద్యం, పరిశుభ్రత, పిల్లల అక్రమ రవాణా నిర్మూలనపై గ్రామస్తులకు ప్రొజెక్టర్ టీవీ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సంతోష, మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్, ఎంపీటీసీ లక్ష్మి, మాజీ సర్పంచ్ ఫణిశాశంక్‌శర్మ, కార్యదర్శి శంకర్‌గౌడ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు వసుమతి, సరళ, సఖీ కేంద్రం ప్రతినిధి కళావతి, తదితరులు ఉన్నారు.

మోదీతోనే దేశానికి భద్రత



పాపన్నపేట(మెదక్): మాట్లాడుతున్న విజయ్‌కుమార్



రామాయంపేట(మెదక్): కరపత్రం అందిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



మాట్లాడుతున్న జిల్లా నాయకులు

అల్లాదుర్గం(మెదక్): భారతదేశానికి ప్రధాని నరేంద్ర మోదీతోనే పూర్తి భద్రత, పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు బీజేపీ జిల్లా నాయకులు రాములు, యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బహిరన్‌దిబ్బ గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు సాయం, ఆయుష్మాన్ భారత్ పథకం కింద పేదలకు ఉచిత ఆరోగ్య భరోసా ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజు, సంగమేశ్వర్, సదానందంగౌడ్, సాయిలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలిచేలా కృషి చేద్దాం

పాపన్నపేట(మెదక్): మెదక్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మెదక్ అసెంబ్లీ ఇన్‌చార్జి విజయ్‌కుమార్ కోరారు. మంగళవారం పాపన్నపేటలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి కేంద్ర పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. కార్యకర్తలు సమష్టిగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. నాయకులు బీకొండ రాములు, కిష్టయ్య, విఠల్, సంగమేశ్వర్, వినోద్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట(మెదక్): పల్లెకు పోదాం పదండి కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆయన కాలనీలో పర్యటించి వార్డు కౌన్సిలర్ చంద్రపు శోభా కొండల్‌రెడ్డితో పాటు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, తదితరులకు కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రామాయంపేట, నిజాంపేట మండలాల ఇన్‌చార్జిలు శ్రీనివాసగౌడ్, నవాత్ రాజేంద్రప్రసాద్, రామాయంపేట మండల అధ్యక్షుడు దయానంద రెడ్డి, నాయకులు రమేశ్, అవినాశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు



చిలప్‌చెడ్(నర్సాపూర్): మాట్లాడుతున్న ఎంపీడీఓ శరత్‌కుమార్

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని గ్రామాల్లో నేటి నుంచి ఈనెల 15 వరకు పారిశుద్ధ్యంపై నిర్వహించే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఎంపీపీ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్‌పై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీల అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు ఈ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని కోరారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామాలను పూర్తి స్వచ్ఛత వైపు కొనసాగించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామాల్లో వారం రోజుల పాటు పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక పాలన అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో రోడ్లు, మురికి కాల్వలు పరిశుభ్రంగా ఉంచాలని, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలన్నారు. అదేవిధంగా దోమలు రాకుండా ఫాగింగ్ చేయించడంతో పాటు, మురికిగుంటల్లో, కాల్వల్లో ఆయిల్‌బాల్స్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్యాంకుమార్, పీఆర్‌ఏఈ మధుబాబు, ఇరిగేషన్ ఏఈ విక్రమ్, విద్యుత్ శాఖ ఏఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు: ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 7 నుంచి 14 వరకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో స్పెషల్‌డ్రైవ్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలు, తండాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్యం పనులు, రహదారులు, పిచ్చిమొక్కల తొలగింపు తదితర పనులు చేపట్టి గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కలీముల్లా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా రక్షణ గోడ నిర్మాణం



ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

శివ్వంపేట(నర్సాపూర్): ప్రమాదాల నివారణ కోసం చేపట్టిన కల్వర్ట్ రక్షణగోడ నిర్మాణం అసంపూర్తిగా నిలిచింది. దీంతో అక్కడ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. తూప్రాన్– నర్సాపూర్ హైవేపై ఏర్పాడిన గుంతలు పూడ్చడంతో పాటు దెబ్బతిన్న కల్వర్టు గోడల మరమ్మతులు సంబంధిత గుత్తేదారు చేపట్టారు. మండల పరిధి చిన్నగొట్టిముక్ల శివారులో కల్వర్టు రక్షణ గోడ పూర్తి స్థాయిలో జరగలేదు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ గోడ నిర్మాణం పూర్తిచేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఏఈ రామకృష్ణ వివరణ కోరగా స్టీల్‌తో సీసీ బెడ్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రభుత్వ భూముల సర్వే



పెద్దశంకరంపేటలో ప్రభుత్వ భూమిని సర్వే చేస్తున్న అధికారులు

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1,258లోని ప్రభుత్వ భూమిని మంగళవారం సర్వే చేశారు. తూప్రాన్ డివిజన్ డీఈఈ శేఖర్‌వర్మ, ఆర్‌ఐ.శరణప్ప తిరుమలాపూర్‌లోని సర్వే నంబర్‌లను సర్వే చేశారు. ఇటీవల ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు సర్వే చేశారు. సర్వే నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ నాగరాణి, రెవెన్యూ సిబ్బంది బాగయ్య, స్థానికులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

ఉగాది వరకు భవనం పూర్తి చేయండి



భవన పనులు పరిశీలిస్తున్న చైర్మన్, పక్కన అధికారులు

నర్సాపూర్: పట్టణంలో నిర్మిస్తున్న మున్సిపాలిటీ కార్యాలయ భవన నిర్మాణ పనులు ఉగాది వరకు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ సూచించారు. మంగళవారం ఆయన పలువురు అధికారులతో కలిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కాగా మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, ఏఈ స్వామి దాస్‌లు భవనానికి వచ్చిన నిధుల వివరాలు ఆయనకు వివరించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ భూపాల్, కౌన్సిలర్ రాంచందర్, బీఆర్‌ఎస్ నాయకులు నగేశ్, ఆంజనేయులుగౌడ్ తదితరులు ఉన్నారు.

కష్టపడి పనిచేసే వారికే పదవులు ఇవ్వాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు అశోక్‌గౌడ్, శివ ప్రసాద్‌గౌడ్

నర్సాపూర్ రూరల్: అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు శివప్రసాద్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి కేసులను సైతం లెక్క చేయకుండా నిరంతరం పోరాడిన వారిని గుర్తించాలన్నారు. ఇతర పార్టీల నుంచి వలసలు వచ్చిన వారిని పక్కన పెట్టాలన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి కాకుండా ఇంకా ఎవరికైన నామినేటెడ్ పదవి ఇస్తే నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

చిరుతను పట్టుకోవాలని వినతి



డీఎఫ్‌ఓకు వినతి ప్రతం అందిస్తున్న భాస్కర్

చేగుంట(తూప్రాన్): గ్రామశివారులో సంచరిస్తున్న చిరుతను పట్టుకోవాలని జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్‌కు వినతి పత్రం అందజేసినట్టు రాంపూర్ మాజీ సర్పంచ్ భాస్కర్ తెలిపారు. మంగళవారం ఆయన డీఎఫ్‌ఓ రవి ప్రసాద్‌ను కలిసి చిరుత గురించిన వివరాలు తెలియజేశామన్నారు. సోమవారం రాత్రి రైతులకు చిరుత కనిపించిందని, సమీప గ్రామాల ప్రజలకు అపాయం పొంచి ఉందని తెలిపినట్టు చెప్పారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నీరజ, డాక్టర్ వికాస్, ఆర్‌బీఎస్‌కె వైద్య బృందం వెంకటేశం, సరితతో పాటు ఉపాధ్యాయులు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని పాతూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డీఈవోగా లక్ష్మీనర్సింలు, ఎంఈఓగా ప్రభాకర్, హెచ్‌ఎంగా నిఖిత, విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల హెచ్‌ఎం ఇందిర, ఉపాధ్యాయులు శోభారాణి, వినోద, సుమంత, మంగ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎల్లమ్మ జాతర

చేగుంట(తూప్రాన్): మండలంలోని కర్నాల్‌పల్లిలోని ఎల్లమ్మ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ రామాగౌడ్ కోరారు. ఆలయం ఆవరణలో మంగళవారం జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రవీణ్, అంజాగౌడ్, కిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి దివ్య (30) అనే వివాహిత అదృశ్యమైనట్లు రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తన భర్త భూదయ్యతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తమకు ఫిర్యాదు అందిందని ఎస్‌ఐ రంజిత్ తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడండి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్: పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ సూచించారు. ఆయన మంగళవారం మున్సిపల్ కమిషనర్‌తో పాటు పురపాలక సిబ్బందితో ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పన్నుల వసూలులో పురోగతి ఉండాలని, వీధి దీపాలు అన్ని వీధుల్లో సక్రమంగా నిర్వహించాలన్నారు. పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు వీధులు, మురికి కాల్వలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా 2024–25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపకల్పనపై అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. సమీక్షలో కమిషనర్ వెంకట్‌గోపాల్, పీఆర్ ఏఈ స్వామిదాస్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సమయ స్ఫూర్తితో ఎదుర్కోవాలి



విపత్కర పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో చూపుతున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్

పాపన్నపేట(మెదక్): సమయ స్ఫూర్తి, ధైర్య సాహసాలతో విపత్కర పరిస్థితులను ఎదుర్కోవచ్చని ఎన్‌డీఆర్‌ఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం పాపన్న పేట లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పోలీసులు, రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు, తన బృందంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన వరదలు, భూకంపాలు, రోడ్లు, నీటిలో సంభవించే అత్యవసర ప్రమాదాల సమయంలో ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో వివరించారు. వరదలు వచ్చినప్పుడు వృథావస్తువులతో నీటిలో తెలియాడే జాకెట్స్ లాగా తయారు చేసుకుని ప్రాణాలను ఎలా కాపాడుకోవాలో విద్యార్థులతో ప్రాక్టికల్ చేయించారు. పల్స్ తగ్గినప్పుడు సీఆర్‌పీచేసే విధానం, రక్తస్రావం జరిగే సమయంలో ఎలా కట్టు కట్టాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ మాడిలెట్టి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఎస్‌ఐ నరేశ్, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి, ఏవో నాగం కృష్ణ, ఉన్నత పాఠశాల, కళాశాల సిబ్బంది, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల కోసం శ్రద్ధగా చదవండి



విద్యార్థులకు సూచనలు చేస్తున్న ఎంఈఓ

కొల్చారం(నర్సాపూర్): పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతీ విద్యార్థి శ్రద్ధగా చదవాలని మండల విద్యాధికారి నీలకంఠం సూచించారు. మంగళవారం మండలంలోని కొంగోడ్‌లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల ప్రాక్టీస్ టెస్టులను పరిశీలించి సలహాలను, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షా సమయంలో భయాందోళనకు గురికావొద్దని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. మాస్ కాపీయింగ్ పాల్పడొద్దని, టీవీలో ఫోన్లకు దూరంగా ఉండాలని, మంచి నిద్ర అవసరమన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమైన ఎంఈఓ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, అల్పాహారం ఏర్పాట్లు, ప్రత్యేక తరగతులకు విద్యార్థుల హాజరు పలు అంశాలపై చర్చించారు. 12న నిర్వహించే డీ వార్మింగ్ డే రోజున అందరు విద్యార్థులు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేసుకునేలా తరగతి ఉపాధ్యాయులు చూడాలన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మహాసభలను విజయవంతం చేయాలి**

కొల్చారం(నర్సాపూర్): ఖమ్మం పట్టణంలోని నయాబజార్ స్కూల్ గ్రౌండ్‌లో ఈనెల 11,12 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర ద్వితీయ విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి మంగళవారం మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అంతరాలు లేని విద్య, ప్రజల హక్కు– ప్రభుత్వ బాధ్యత అన్న అంశంపై ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

◆ **నట్టల నివారణ మాత్రల పంపిణీ**

కౌడిపల్లి(నర్సాపూర్): పిల్లల ఆరోగ్యం కోసం విటమిన్ ఏ, నట్టల నివారణ మాత్రలను అర్హులందరికీ పంపిణీ చేయాలని మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం కౌడిపల్లి పీహెచ్‌సీలో ఏఎన్‌ఎం, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లతో సమీక్ష నిర్వహించారు. నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రమేశ్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **సమ్మె నోటీస్**



కొల్చారం(నర్సాపూర్): ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16న సమస్యల సాధన కోసం దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ఆశ వర్కర్లతో కలిసి పీహెచ్‌సీ సీహెచ్ ఓ మేరీ గ్రేస్‌కు సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కవిత, గీత, లక్ష్మి, సబితం పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట(మెదక్): గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఈ నెల 16 నుంచి సమ్మె నిర్వహించనున్నట్లు ఎంపీపీ కార్యాలయ అధికారి శ్రీశైలంకు సమ్మె నోటీస్ అందించారు. కార్యక్రమంలో సిద్దిరాములు, బాబు, మల్లేశం, దుర్గయ్య, ఎల్లయ్య, రాజు పాల్గొన్నారు.

◆ **కార్మికులకు వేతనాలు కోసం సమ్మె**

చేగుంట(తూప్రాన్): మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు అందించాలని ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె చేస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ అన్నారు. చేగుంట ఎంఈఓ కార్యాలయం వద్ద సమ్మెకు సంబంధించిన కరపత్రం మధ్యాహ్న భోజన కార్మికులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, లావణ్య, నవీత, మండలంలోని భోజన కార్మికులు పాల్గొన్నారు.

◆ **16న దేశవ్యాప్త భారత్ బంద్‌కు పిలుపు**

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న దేశవ్యాప్త భారత్ బంద్‌కు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యావసర సరుకులపై, ఆహార వస్తులపై, పెట్రోల్ డీజిల్, కిరోసిన్, వంటగ్యాసులపై ఎక్సైజ్ సుంకంని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో బడ్జెట్లో కోత విధిస్తూ ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఆహార భద్రత కార్డుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆహార భద్రత చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు రామస్వామి, నర్సింలు, నారాగౌడ్, రేగుల అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

◆ **సభ్యత్వ నమోదు**

హవేళిఘణాపూర్(మెదక్): భారత కిసాన్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్గ సభ్యుడు భాస్కర్ రైతులకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి వారికి రావాల్సిన పథకాల గురించి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వాలు వచ్చినా రైతులకు పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెంచుకొని వ్యవసాయానికి సాకారం అందించాలన్నారు. కార్యక్రమంలో రైతులు నరేందర్‌రెడ్డి, శ్రీపాల్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.